BHAVAVEENA
Vol. 16, Issue. 4, April - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



## Contents (విషయ సూచిక)

| | | |
|---|---|---|
| 1. శారదా అశోకవర్ధన్ నవలలు-ఇతివృత్త వైవిధ్యం | - అల్లు గణేష్ | 5 |
| 2. గోదావరి నదీ తీరాలలో కోయ జీవన శైలి | - డా॥. బూసి వెంకటస్వామి | 8 |
| 3. ఉప్పులధడియం కవిత్వంలో "నగర చిత్రీకరణ" | - డి. ప్రమీల | 12 |
| 4. కాటమరాజు కథలలో - కథనఘటకాలు | - డా. దాసరి విజయకుమారి | 15 |
| 5. మహావీర చరితం - భవభూతి వర్ణనా వైచిత్రి | - డా॥ దోనేపూడి రామాంజనేయ శర్మ | 19 |
| 6. పులిముగ్గు - ఒక క్షుద్రవిద్య | - డా. సింగుపురం నారాయణరావు & | 23 |
| | - డా. సుసర్ల ఇందిర | |
| 7. హాస్య చరిత్ర | - ఇంద్రకంటి శ్రీనివాస్ | 26 |
| 8. పెద్దన - మనుచరిత్ర - పర్యావరణ వర్ణన | - డా.. జూరెడ్డి నిర్మల | 29 |
| 9. తెలుగు సాహిత్య మాస పత్రికలు - సామాజిక సేవ | - డా. జరుపుల రమేష్ | 33 |
| 10. తెలుగు కథ - శ్రామిక వర్గ ఉద్యమం | - డా॥ కె.వెంకటరమణ | 39 |
| 11. పత్రికా భాష - నవీకరణ | - డా॥ కె. కరుణశ్రీ | 42 |
| 12. "మూడో మనిషి కవితా సంపుటి - మాతృ హృదయం" | - యం. ప్రభావతి | 45 |
| 13. సన్నపురెడ్డి కథల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణాలు | - మల్లెం శివప్రసాద్ | 47 |
| 14. "యానాది" తెగ-సంస్కృతి-సంప్రదాయాలు | - డా॥ ముడావత్ వెంకటేష్ | 50 |
| 15. వన రక్షణే - జనరక్షణ (వృక్ష గాథ తాత్త్వికత) | - మూడే నాగేంద్ర నాయక్ | 54 |
| 16. బోయి భీమన్న వచన కవిత్వం - దళిత దృక్పథం | - డా॥ ఎన్. భీమన్న | 58 |
| 17. రాసాని కథలు - కళాకారుల జీవితం | - డా॥ పి. జయచంద్రుడు | 61 |
| 18. అర్నాద్ కథలు - మానవ సంబంధాలు | - డా॥ పప్పుల వెంకటరమణ | 65 |
| 19. జాతీయోద్యమ సాహిత్యం | - డా॥ పి. విజయకుమార్ | 68 |
| 20. జాషువా ఆత్మీయతాపతాక గబ్బిలం | - ఎస్. బయారెడ్డి & -డా॥ వి. రవి శంకర్ | 71 |
| 21. ఆంధ్ర మహాభారతం - వివిధ రాజు పాత్రల విశ్లేషణ | - డా॥ యస్. చిన్నరెడ్డయ్య | 74 |
| 22. గోరటి వెంకన్న పాటలు - శ్రమ సౌందర్య తత్త్వం | - యం. ఆదిశేషయ్య, | 81 |
| 23. మహాభారతంలో గాంధారి స్వభావచిత్రణ | - డా॥ గుమ్మనూరు ఉషారాణి | 86 |
| 24. పాటలో కులవృత్తుల చిత్రీకరణ | - డా. కసప నరేందర్ | 90 |
| 25. ప్రబంధ సాహిత్యం - చారిత్రక ఆనవాలు | - డా. విస్తాలి శంకరరావు | 100 |
| 26. తెలుగు సాహిత్యంలో సేద్యం - కర్షకుడు | - జి. సుకన్య | 103 |
| 27. సమకాలీన తెలుగు నవలలలో 'తాండా' - సామాజిక దృక్పథం | - డా॥ హెచ్. కిషన్ | 108 |
| 28. గుఱ్ఱం జాషువా "తెరచాటు" నాటకం - సామాజిక దృక్పథం | - డా॥ చుక్కా శ్యామల కుమార్ | 114 |
| 29. దళిత స్త్రీ - చారిత్రక నేపథ్యం | - కె.వి. పద్మావతి | 117 |
| 30. మానవ జీవితంలో తెలుగు సామెతలు - సాంఘిక నేపథ్యం | - డా॥ పులపర్తి శ్రీనివాసరావు | 121 |

భావవీణ
BHAVAVEENA
Vol. 16, Issue. 4, April - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# మహాభారతంలో గాంధారి స్వభావచిత్రణ

- డా॥ గుమ్మనూరు ఉషారాణి, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుంగనూరు, చిత్తూరు జిల్లా.

నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయ ముదీరయేత్ ॥

వేదవ్యాసుడు లోకహితార్థం మూడు సంవత్సరాలు నిష్ఠతో భారతకథను 'జయ' కావ్యంగా రచించాడు. ఇందులో వ్యాసుడు ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే చతుర్విధ పురుషార్థాలను సాధించడానికి అవసరమైన విజ్ఞానాన్ని చక్కగా నిబిడీకృతం చేశాడు. ఈ కావ్యంలో వేదాలు, శాస్త్రాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారమంతా చోటుచేసుకోవడంవల్ల ఇది 'పంచమవేదం'గా, 'భారతీయ విజ్ఞాన సర్వస్వం'గా ప్రసిద్ధి చెందింది.

ఉగ్రశ్రవుడు శౌనకాదిమునులకు భారతకథను వివరించి చివరిగా -

"యదిహాస్తి తదన్యత్ర, యన్నేహాస్తి నతత్ క్వచిత్"

అని అన్నాడు. అంటే ఇందులో ఉండేదే ఎక్కడైనా వుంటుంది, ఇందులో లేనిది ఎక్కడా లేదు అని అర్థం. ఈ కావ్యంలో మనం సమాజంలో నేటికీ చూస్తున్న అన్న దమ్ముల ఆస్తితగాదాలు, కామాంధుల అరాచకాలు, మహిళలపట్ల దౌర్జన్యాలు, దుర్వ్యసనాలకు బానిసలై భార్యలను పదుగురిలో నవ్వులపాలు చేసే భర్తలు, పసిబిడ్డలను సైతం కక్షలతో చంపివేసే కిరాతకులు ......... ఇలా అన్నీ ఆనాటి భారతంలో మనకు దర్శనమిస్తాయి.

భారతంలో మనకు వినతాకద్రువలు, దేవయాని, శర్మిష్ఠ, శకుంతల, సత్యవతి, కుంతి, మాద్రి, గాంధారి, ద్రౌపది, సుదేష్ణాదేవి, ఉత్తర ............ ఇలా లెక్కకు మిక్కిలిగా వనితామణులు దర్శనమిస్తారు. వ్యాసవిస్తృతికి వెఱచి కేవలం గాంధారిని మాత్రమే ఎన్నుకున్నాను.

సృష్టికర్త సృష్టించిన ఒక అపూర్వ సృష్టి స్త్రీ. అన్ని రకాల బాంధవ్యాలను తన హృదయంలో నింపుకొని అందరికీ సమానమైన ప్రాధాన్యతనిచ్చి తనకంటూ ఏమీ మిగుల్చు కోని ఉన్నత వ్యక్తిత్వం స్త్రీది. అయితే పురాణాలు, ఇతిహాసాలు, కావ్యాలు మొదలైనవాటిలో స్త్రీలను వివిధ కోణాలలో దర్శిస్తే, వారి విభిన్న స్వరూప స్వభావాలు మనకు దర్శనమిస్తాయి. మహాభారతంలోని గాంధారి అతిశయరూపలావణ్య, శీలము, ఆభిజాత్యము కలదిగా మనకు పరిచయమౌతుంది.

గాంధారి దుర్యోధనాది కౌరవులకు జన్మనిచ్చినతల్లి. అంధుడైన భర్తతో జీవితాంతం అనుకూలంగా నడచిన ధర్మపత్ని. ఈమె ఇతివృత్తం మనకు శ్రీమదాంధ్ర మహాభారతంలో పంచమశ్వాసంలో ప్రారంభమౌతుంది. అంబిక కొడుకైన ధృతరాష్ట్రుడిని పట్టాభిషిక్తుని చేసిన తర్వాత భీష్ముడు అతడికి వివాహం చేయడానికి ఒక యోగ్యురాలైన వధువును అన్వేషించే సమయంలో సుబలుని కూతురైన గాంధారిని గురించి ఇలా ప్రస్తావించాడు.

"......... గాంధార పతియయిన సుబలుని కూఁతు గాంధారియను దాని, నతిశయరూపలావణ్య, శీలాభిజాత్య సమన్వితగా ...." (ఆదిపర్వము) ఈమె పరిచయం చేయబడింది. అంతేకాక గాంధారి ప్రత్యేకతను గూర్చి ఇలా వివరించాడు భీష్ముడు.

క॥ ఈ కులము వివర్ధింపగ
నా కభిమత;మేను వింటి నలినేక్షణ దా
"నేక శత సుతులఁ" బడయగ
నా కన్యక వరము వడసెనట హరుచేతన్

(ఆదిపర్వము-పంచమాశ్వాసము)

కౌరవవంశాభివృద్ధే భీష్ముని లక్ష్యం. కులవిస్తారం కావాలంటే విస్తృత సంతానాన్ని కనగలిగే కులసతికావాలి. గాంధారి నూర్గురు కొడుకులు, ఒక కూతురుని కంటుందని శివుని వరం. కాబట్టి ఈ సంబంధం యోగ్యమైనదని అన్నాడు. అందుకు సుబలుడు (గాంధారి తండ్రి) సమ్మతించాడు.